అద్భుత ప్రగతి సాధించాం.. ఆశీర్వదించండి

• కూకట్‌పల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు • బాలాజీనగర్ డివిజన్‌లో ముమ్మర ప్రచారం

బాలాజీనగర్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కవిత

ఎమ్మెల్యే కృష్ణారావుకు మద్దతు తెలుపుతున్న బాలానగర్ మండల ప్రైవేటు పాఠశాలల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 11 : గత పదేండ్లలో కూకట్‌పల్లి నియోజకవర్గం అద్భుత ప్రగతినిసాధించిందని.. కాలనీలు, బస్తీల్లో తాను చేసిన అభివృద్ధి పనులను చూసి మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బాలాజీనగర్ డివిజన్‌లోని ఆంజనేయనగర్, బాలాజీనగర్, కేపీహెచ్‌బీ కాలనీ 1,3వ రోడ్లు వివిధ ప్రాంతాల అసోసియేషన్ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పదేండ్ల క్రితం కూకట్‌పల్లిలో తాగునీటి కోసం ఖాళీ బిందెలతో రోడ్లపై యుద్ధాలు జరిగేవని.. ప్రస్తుతం రిజర్వాయర్లను నిర్మించి పైప్‌లైన్ వ్యవస్థను ఆధునీకరించడంతో ప్రజలందరికీ సమృద్ధిగా తాగునీరందుతుందని తెలిపారు. అదేవిధంగా అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించానన్నారు. కూకట్‌పల్లి రంగధాముని చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వరద నీటి ముంపు సమస్యలను పరిష్కరించేందుకు కాలువలన్నింటినీ ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు.

సీఎం కేసీఆర్ పాలనలో పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందాయన్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు అధికారంలోకి వచ్చేది లేదని వారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. బీఆర్ఎస్ పార్టీని మరోసారి ఆశీర్వదించాలని.. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీనీ అందించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబూరావు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే ఆగమైతం..

కాంగ్రెస్, బీజేపీ నేతల మాటలు నమ్మితే ఆగమైపోతాము.. రాష్ట్రాభివృద్ధి.. సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం బాలాజీనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ఎమ్మెల్యే కృష్ణారావు ప్రారంభించి మాట్లాడారు. పదేండ్ల కాలంలో బాలాజీనగర్ డివిజన్‌లో సమస్యలన్నింటినీ పరిష్కరించి ఆదర్శవంతంగా అభివృద్ధి చేశారన్నారు. ప్రజలు అభివృద్ధిని చూసి గుర్తుకు ఓటెయ్యాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శిరీష, మాజీ కార్పొరేటర్ బాబూరావు, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్ పలువురు బీఆర్ఎస్ పార్టీ నేతలున్నారు.

'అభివృద్ధి చేశా.. నాకెవ్వరూ పోటీ కాదు'

బాలానగర్ : కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేశామని, అభివృద్ధిలో పోల్చుకుంటే తనకెవ్వరూ.. పోటీ కాదని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో కార్పొరేటర్ నర్సింహ యాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రైవేటు పాఠశాలల వెల్ఫేర్ అసోసియేషన్ వారు నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలానగర్ మండల ప్రైవేటు పాఠశాలల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులంతా ముక్త కంఠంతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు మద్దతు ప్రకటించారు. ఎమ్మెల్యే కృష్ణారావు గెలుపు కోసం తమ వంతు సహకారం అందిస్తామని ప్రకటించారు. అదే విధంగా ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌కు చెందిన పలువురు మైనార్టీ యూత్ సభ్యులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మైనార్టీల మద్దతు బీఆర్ఎస్ పార్టీకే అని వెల్లడించారు. హస్మత్‌పేట అంజయ్యనగర్‌కు చెందిన కవిత ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్ చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో సబ్బండ వర్గాల ప్రజలు తమ సంపూర్ణ మద్దతు తనకు ప్రకటిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు.

బాలాజీనగర్‌లో బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కార్యక్రమంలో బాలానగర్ మండల ప్రైవేటు పాఠశాలల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సుశీల్, ప్రధాన కార్యదర్శి కాశిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నరేందర్ గౌడ్, సయ్యద్ ఎజాజ్, ఇర్ఫాన్, హరినాథ్, ఏనుగుల తిరుపతి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటేసి గెలిపించండి..

• కాలనీల్లో కార్పొరేటర్ల విస్తృత ప్రచారం

కేపీహెచ్‌బీ కాలనీ/నవంబర్ 11 : కూకట్‌పల్లిలోని ప్రజా సమస్యలన్నింటినీ పరిష్కరించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును మరోసారి గెలిపించాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్, వసంతనగర్ కాలనీలో ఇంటింటి తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సురేశ్‌రెడ్డి, సాయిబాబా చౌదరి, వెంకట్‌రెడ్డి, ఎర్రా నాగేశ్వర్‌రావు, సూరిబాబు తదితరులున్నారు.

కూకట్‌పల్లిలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, బీఆర్ఎస్ నేతలు

అదేవిధంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గెలుపుకోసం కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ కాలనీలు, బస్తీల్లో శనివారం ప్రచారం చేశారు బీఆర్ఎస్ పార్టీ నేతలు వాసుదేవరావు, సంతోష్, ప్రభాకర్, విష్ణు తదితరులున్నారు.

మూసాపేటలో...

మూసాపేట : ఎమ్మెల్యే కృష్ణారావుకు మద్దతుగా శనివారం మూసాపేట డివిజన్ పరిధిలోని జనతా నగర్‌లో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు కమిటీ మెంబర్ ఇనుగంటి రాజు, రమేశ్‌యాదవ్, రాము, గోపాల్, రవీందర్, బలరాం, రమేశ్, ఎస్‌కే నవాజ్, రవివర్మ, నగేశ్, సురేందర్, కృష్ణ, ఎండీ బాబుజాని, లక్ష్మణ్, దత్త, శ్యామల, పద్మ, లత, మీనా, చైతన్య పాల్గొన్నారు.

బాలానగర్ డివిజన్‌లో..

బాలానగర్ : కూకట్‌పల్లిలో మరోసారి గెలాబీ జెండా ఎగురవేయడం ఖాయమని ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని హరిజన బస్తీ, మాలబస్తీ, ముస్లింబస్తీ, యాదవబస్తీ, కుమ్మరిబస్తీ, శాంతినికేతన్‌కాలనీల్లో ఆయన ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన అభివృద్ధి పనులను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే కృష్ణారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు నరేందర్‌గౌడ్, మక్కల నర్సింగ్, కర్రె లావణ్య, ఇర్ఫాన్, హరినాథ్, ఏనుగు తిరుపతి, రాజేశ్వరీ, లలిత, బుర్రి యాదగిరి, జహంగీర్ మహిళలు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఫతేనగర్‌లో...

ఫతేనగర్ డివిజన్‌లో కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ శనివారం ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఎల్బీఎస్‌నగర్‌లో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలానగర్‌లో ...

ఫిరోజ్‌గూడలో శనివారం బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి కరపత్రాలు పంచుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

SPRING'S HIGH SCHOOL
(Recognised by Govt. of T.S)
42 YEARS OF ACADEMIC EXCELLENCE
విద్యార్థినీ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, మిత్రులకు, అధికారులకు, శ్రేయోభిలాషులకు దీపావళి శుభాకాంక్షలు
Bharat Nagar, Moosapet. Ph : 040-23812788

దీపావళి శుభాకాంక్షలు
ఫతేనగర్ డివిజన్ ప్రజలకు, నాతోటి న్యాయవాదులకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు దీపావళి శుభాకాంక్షలు
డి. వెంకటేష్
B.Com, PGDMIR, LL.B
BRS లీగల్‌సెల్, సీనియర్ న్యాయవాది
మూసీ బరిలో పెత్రలి Metropolitan Criminal Court Bar Association (MCCBA)
వాంపల్లి కోర్టు, నిజాంపేట్ Hyd
మీ... డి. వెంకటేష్ (D.V.)

దీపావళి శుభాకాంక్షలు
కె.పి.హెచ్.బి. కాలనీ వాసులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
దీపావళి శుభాకాంక్షలు
ఆలయ కమిటీ
పాలక వర్గం & ఫౌండర్ ట్రస్టు 9866967017

దీపావళి శుభాకాంక్షలు
15 YEARS OF EXCELLENCE
MONTESSORI GROUP OF SCHOOLS
PRESTIGIOUS PROJECT
ADMISSIONS ARE IN PROGRESS
MONTRIDGE CBSE SCHOOL
9963330055 9864550077 9963330059 9864550099
Plot No 144, Mahadevapuram, Gajularamaram, Hyderabad - 500055
www.montridge.in
email: info@montridge.in

దీపావళి శుభాకాంక్షలు
విద్యార్థినీ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, మిత్రులకు, అధికారులకు, శ్రేయోభిలాషులకు దీపావళి శుభాకాంక్షలు
G.ASHOK
Correspondent
VASARA VIDYALAYA HIGH SCHOOL
(Recog.) Ph : 9866303317
West Sai Nagar, Allwyn Colony, Phase-II, Kukatpally.

Established by the renowned and eminent Management of Vivekananda Degree College, Kukatpally, Hyd-72
SANGHAMITRA DEGREE & PG COLLEGE
DOST College Code: 12111 (Affiliated to Osmania University) Co-Education
Behind BJP Office, Kukatpally, Hyderabad, Medchal Dist.
Ph: 040-4854 4098, 95539 55724
ADMISSIONS ARE IN PROGRESS
B.Sc Data Science; Maths, Statistics & Data Science; Maths, Chemistry & Comp. Science; Maths, Physics & Comp. Science; Maths, Statistics & Comp. Science
B.Com Business Analytics; Comp. Applications
BBA Bachelor of Business Administration
BCA Bachelor of Comp Applications
M.Sc Statistics; Computer Science

VIVEKANANDA DEGREE& PG COLLEGE
(Affiliated to Osmani University)
UG DOST College Code:11250, PG College Code:1250
Co-Education
Opp. BJP Office, Kukatpally Bus Stop, KU KATPALLY, Hyd-72.
Ph: 93940 68321, 7843202977, 040-40116098
ADMISSIONS ARE IN PROGRESS
B.Sc M.C.Cs | M.PCs; M.S.Cs | M.S.Data Science; Mb.CBt | Bc.C.Bt
B.Com General; Business Analytics; Comp. Appl
BA History; Economics; Palitical Science
BBA Bachelor of Business Administration; Retail Management
BCA Bachelor of Computer Applications
M.Sc Computer Science
M.Com

Pooja JEWELLERS
Since: 2001
916 HALLMARKED GOLD
BIS CERTIFIED JEWELLERS
రండి! బంగారం కొనండి!!
మా కృపమర్యాదకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు దీపావళి శుభాకాంక్షలు.
916 KDM అన్ని రకముల బంగారు ఆభరణములు హాల్‌మార్క్‌తో లభించును
బంగారం దుద్దులు, ఉంగరాలు, గొలుసులు హాల్ మార్క్‌తో లభించును.
H.No.6-2-103/1/A, Balanagar Main Road, Opp : Majestic Garden, Ph : 040-23775389, 65967761